8. 2. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 244 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

### కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు

### రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు):**



మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో,

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే




- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసిఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు.

**హైదరాబాద్,ఫిబ్రవరి 7 వెలుతురు:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు




గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు




**కౌలాలంపూర్,ఫిబ్రవరి 7 వెలుతురు:**
మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

### అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు

### విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి

### మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల



# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

- జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఈ చిన్నచూపు.?
- అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎంపానల్ చేయాలి
- నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్
- పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి
- రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.? లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

### ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?

ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.? ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.? జిల్లా డిపిఆర్ఓ ల వద్ద జిల్లాలో పనిచేసే రిపోర్టర్ల

## మీ ఆస్తులకు రక్షణ బాధ్యత నాది

# కబ్జాదారుల అంతు చూస్తా

- చచ్చి బతికి మీకు సేవ చేసేందుకే వచ్చిన
- ఈ జన్మాంతం మీ సేవకుడినే...
- కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే...
- బీఆర్ఎస్ 4 సీట్లకే పరిమితం కాబోతోంది...
- కాంగ్రెస్, ఎంఐఎం కలిసినా 20 సీట్లలోపే..



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 07:**
కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం ఈసారి భారతీయ జనతా పార్టీదేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ లో ప్రజల ఆస్తులకు రక్షణ కవచంగా



నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఇకపై కరీంనగర్ లో ప్రజల జాగాలను కబ్జాలు చేసే నాయకుల భరతం పడతానని హెచ్చరించారు. బీఆర్ఎస్ పాలనలో కబ్జాలకు పాల్పడిన 9 మంది కార్పొరేటర్లను అరెస్ట్ చేయించి బొక్కలో వేసిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ లో బీఆర్ఎస్ పనైపోయిందని, ఈ ఎన్నికల్లో 4 సీట్లకే పరిమితం కాబోతుందన్నారు. కాంగ్రెస్,ఎంఐఎం కలిసినా 20 సీట్లు దాటబోవని అన్నారు. కేంద్రం నుండి వరదలా నిధులు వస్తున్నాయని, మేయర్ పీఠాన్ని అప్పగిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున కరీంనగర్ లోని రాజస్తాన్ చౌరస్తా, లయోలా కాలేజీ, బుట్టి రాజారాం కాలనీల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలోని 16, 19, 20 డివిజన్ల అభ్యర్థులు గిత్త రాజేంద్ర ప్రసాద్, మూల రుక్మిణీ, జాడి బాల్ రెడ్డి లను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

### అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ

### 50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన

## క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

### ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు

### ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్

### శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 7 వెలుతురు:**



దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదిక అయ్యింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. హైదరాబాద్ హైటెక్ సిటీతో మారిన టెక్నాలజీ గతి, ఇప్పుడు అమరావతి క్వాంటమ్ వ్యాలీతో మరింత జోరుగా ముందుకు సాగనుంది. ప్రపంచంలోనే

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

- ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
- గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు

**కామారెడ్డి,ఫిబ్రవరి7 వెలుతురు:**

కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.



## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

**సిద్దిపేట,ఫిబ్రవరి 7 వెలుతురు:**


పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు




**రాయపూర్,ఫిబ్రవరి 7 వెలుతురు:**

మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ÷ూగా, బిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డంగ÷క్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.? దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

### చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.? ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది, "చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని" పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు, చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు, ఇదేనా ప్రజా పాలన.? ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.? జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి, మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### నచ్చినవారికి అక్రిడేషన్, ప్రశ్నించేవారికి నిరాకరణ..

జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి.చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదు వారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

### మీ ఆస్తులకు రక్షణ బాధ్యత నాది

# కబ్జాదారుల అంతు చూస్తా

చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

రాజస్థాన్ చౌరస్తా వద్ద...

పెద్ద పంచాయతీ గా ఉన్న మల్కాపూర్ కరీంనగర్ కార్పొరేషన్ లో కొత్తగా కలిసినా పెద్దగా అభివృద్ధి లేదు. కేంద్ర నిధులతోనే చింతకుంట నుంచి శాతవాహన యూనివర్సిటీ వరకు.. రోడ్డు వేయడంతో పాటు అందమైన డివైడర్లు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసిన. శ్రీ లక్ష్మి హోమ్స్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. తాగునీటి సరఫరా కూడా సరిగా లేదు. ూజ కాలనీలో రాజస్థాన్ హోటల్ దగ్గర రోడ్డు విస్తరణ లేదు. లక్ష్మీపూర్ నుంచి చింతకుంట వరకు రోడ్డు చాలా దెబ్బతిన్నా కొత్త రోడ్డు వేయలే. ఇక్కగ వీధి దీపాలు, సీసీ కెమెరాలు లేక రక్షణ కరువైంది. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో బిజెపి కి అవకాశం రాలేదు. ఈసారి బీజేపీ అభ్యర్థి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించండిడ మీ ప్రాంత అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా. కరీంనగర్ కార్పొరేషన్ లో కలిసిన విలీన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా. అమృత్ 2.0 ద్వారా రూపాయిలు 132 కోట్లు వచ్చాయి. మల్కాపూర్ చింతకుంట ఏరియాలో మొత్తం వాటర్ సప్లై చేసి ఈ ప్రాంత రూపు రేఖలు మారుస్తా. మల్కాపూర్ కు మొత్తం 11 కొత్త సీసీ రోడ్లు రూ.11.60 కోట్ల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తా. ఇందుకు సంబంధించిన నిధులు సిద్ధంగా ఉన్నాయి. టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభిస్తాం . చింతకుంట కూడా ఆరు రోడ్లు డ్రైనేజీ కోసం.. రూపాయలు 6. 52 కోట్లు సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో పోచమ్మ గుడి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని విజప్తులు వచ్చాయి. ఆ బాధ్యత నేను తీసుకుంటా.

### లయోలా కాలేజీ వద్ద...

కరీంనగర్ లో రేకుర్తి ముఖచిత్రం అభివృద్ధి పరంగా మార్చి చూపించింది కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ నిధులే.. ఓవైపు భూ కబ్జాదారులు కొందరు ఇక్కడి భూముల్ని జాగాలు విధ్వంసం చేస్తుంటే.. మేము ఇక్కడ ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకున్నాం. అత్యధికంగా ఇక్కడి చాలా రోడ్లు కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించాం. రేకుర్తి చౌరస్తా నుంచి చింతకుంట చౌరస్తా దాకా యూనివర్సిటీ మీదుగా జాతీయ రహదారి నిధుల నుంచి రోడ్డును వెడల్పు చేసి డివైడర్ పెట్టి సెంట్రల్ లైటింగ్ తో ఈ రోడ్డును అద్భుతంగా తీర్చిదిద్దాం. సిసి రోడ్లు చాలా కాలనీలో ఏర్పాటు చేశాం శాతవాహన కాలనీలో కొత్త రోడ్లు వేసాం. లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్డును కొత్తగా నిర్మించాం. రేకుర్తిలో నేషనల్ హెల్త్ మిషన్ నిధుల ద్వారా బస్తి దవాఖానను పేద ప్రజల కోసం ఏర్పాటు చేశాం. 20 వ డివిజన్లో శివాలయం ప్రాంతంలో స్మార్ట్ సిటీ నుంచి రోడ్లు వేశాం. ప్రస్తుతం కొన్ని చోట్ల వాటర్ పైప్లైన్ పనులు నడుస్తున్నాయి .వాటిని త్వరలో పూర్తి చేస్తాం. అమృత్ 1.0 తో వచ్చిన నిధులతో నిధులతో ఈ ప్రాంతంలో కొంత తాగునీటి ఇబ్బంది తీర్చాం. ప్రస్తుతం అమృత్ 2.0 ద్వారా వచ్చిన నిధులను ఆరు నెలల్లోనే ప్రతి గల్లీకి తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటాం. కొత్తగా రిజర్వాయర్లు కడుగుతాం సంపు హౌస్ లు నిర్మిస్తాం పైపులైన్లు ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా ఈ రేకుర్తి నుంచి కొత్తపల్లి వరకు. రోడ్డు వేసి అద్భుతమైన డివైడర్లు పెట్టి స్ట్రీట్ లైట్ తో కొత్తపల్లి వరకు సరికొత్త మార్గాన్ని నిర్మిస్తాం. రేకుర్తిలో ఇటీవల కొత్తగా రెండు రోడ్లకు రూపాయలు 1. 94 కోట్లతో నిధులు మంజూరు చేసాం. ఎన్నికలు పూర్తవగానే పనులు ప్రారంభిస్తాం.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు _న్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

### పోచారం కాంగ్రెస్‌లోకి

# ఎందుకెళ్లారు

అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు.

ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు.

భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు. 42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మీ, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేదని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని కేటీఆర్ అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బ్జడెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఒడిశా గవర్నర్‌తో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం భేటీ

## ఒడిశా ప్రగతిశీల వృద్ధితో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు - గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి



**వెలుతురు 07 ఫిబ్రవరి 2026 పిఐబీ హైదరాబాద్:** పీఐబీ నేతృత్వంలో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం శనివారం రోజున లోక్ భవన్‌లో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటిని కలిసింది. ప్రతినిధి బృందాన్ని సాదరంగా స్వాగతించిన గవర్నర్... ఒడిశా అభివృద్ధి ప్రయాణం, జాతీయ పురోగతికి పెరుగుతున్న ఒడిశా సహకారం గురించిన విశేషాలను పంచుకున్నారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఒడిశా సుస్థిర వృద్ధిని కొనసాగిస్తోందని, రాష్ట్ర ఆర్థిక పునాదులను బలోపేతం చేసుకుంటోందని అన్నారు. మిగులు ఆదాయం గల రాష్ట్రంగా ఒడిశా గుర్తింపు పొందిందనీ, జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుందని ఆయన పేర్కొన్నారు. ఒడిశా అభివృద్ధి ప్రయత్నాల్లో కేంద్ర ప్రభుత్వ నిరంతర మద్దతునూ గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రధాన మౌలిక సదుపాయాల కార్యక్రమాలను డాక్టర్ కంభంపాటి ప్రముఖంగా ప్రస్తావించారు. అన్ని జిల్లాలకు రైల్వే కనెక్టివిటీని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనేక ముఖ్యమైన జాతీయ రహదారులు ఒడిశా మీదుగా వెళుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం రూ.1.30 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో హైవేలు, రైల్వేలకు సంబంధించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రస్తుతం




అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. ఇటీవల ప్రకటించిన సెమీకండక్టర్ ప్రాజెక్ట్, జాతీయ జలమార్గం-5 వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని గవర్నర్ పేర్కొన్నారు. ఒడిశా సహజ వనరుల ప్రయోజనాలను గురించి గవర్నర్ ప్రస్తావిస్తూ... రాష్ట్రం పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉందని తెలిపారు. పారాదీప్, ధమ్రా, గోపాల్‌పూర్ వంటి కీలక ఓడరేవులను ఒడిశా కలిగి ఉందనీ, బలమైన కనెక్టివిటీ నెట్‌వర్క్‌లు వీటికి మద్దతునిస్తున్నాయని అన్నారు. ఒడిశాలో బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్, మాంగనీస్, క్రోమైట్ వంటి ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయనీ, ఇవి వేగవంతమైన పారిశ్రామిక వృద్ధికి దోహదం చేస్తున్నాయని ఆయన వివరించారు. "మైనింగ్, పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి పనులకు సమర్థంగా ఉపయోగిస్తున్నారు" అని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగంలో పురోగతిని ప్రధానంగా ప్రస్తావించిన గవర్నర్... చిరు ధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో ఒడిశా దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని పేర్కొన్నారు. వ్యవసాయ వృద్ధిని, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఒడిశా రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసిస్తూ... ఒడిశా హస్తకళలు, చేనేత ఉత్పత్తులు దాని ప్రత్యేక గుర్తింపును ప్రతిబింబిస్తాయని డాక్టర్ కంభంపాటి వ్యాఖ్యానించారు. సంబల్‌పురి చీరలు, మానియాబంధ, గంజాం చేనేత వస్త్రాలు, కోట్‌పాడ్ వస్త్రాలు, ఇత్తడి, బెల్-మెటల్ వర్క్స్, కటక్ ఫిలిగ్రీ, పిపిలి అప్లిక్ (చాందువా), రఘురాజ్‌పూర్ పట్టచిత్రాలకు దేశవిదేశాల్లోనూ విస్తృత గుర్తింపు, డిమాండ్ ఉందని గవర్నర్ తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా భువనేశ్వర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఐఐటీ, ఎయిమ్స్, నైసర్, వరల్డ్ స్కిల్ సెంటర్ వంటి సంస్థలు రాజధాని చుట్టుపక్కల ఏర్పాటయ్యాయనీ, రాష్ట్ర సమగ్ర వృద్ధికి అనుకూలమైన వ్యవస్థను అవి సృష్టిస్తున్నాయని ఆయన వివరించారు. పీఐబీ హైదరాబాద్ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి నేతృత్వంలోని తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం ఒడిశా అభివృద్ధి పట్ల ప్రశంసలు వ్యక్తం చేసింది. ఒడిశా రాష్ట్ర పర్యటన అనుభవాలను పంచుకుంది. పీఐబీ భువనేశ్వర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మహేంద్ర ప్రసాద్ జెనా, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ స్వాధిన్ శక్తి ప్రసాద్, లోక్ భవన్ సీనియర్ అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు.




# బీసీల ద్రోహి బీఆర్ఎస్

- బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తికి బీఫామ్ ఎలా ఇస్తారు.?
- మున్సిపల్ ఎన్నికలతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు
- బహుజన సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** బీసీల ద్రోహి ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీయేనని ఆరోపించారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. మున్సిపల్ ఎన్నికల వేళ ఆ పార్టీ బండారం బట్టబయలైందన్నారు. కోర్టుల్లో కేసు వేసి బీసీ బిల్లుకు మోకాలడ్డిన వ్యక్తికి మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో బీఫామ్ ఇచ్చి బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ఏంటో గులాబీ నేతలు చెప్పకనే చెప్పారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లలో ఇచ్చిన మాట ప్రకారం రేవంతన్న సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా ఇవ్వాలని సంకల్పించి, జీవో నెంబర్ 9ని తెస్తే.. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన దుర్మార్గుడికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. గతంలో ఆ పిటిషనర్ రేవంతన్నతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి కాంగ్రెసును బద్నామ్ చేసిన పింకీ బ్యాచ్.. ఇప్పుడు బీసీల అసలు ద్రోహి ఎవరో సమాధానం చెప్పాలన్నారు. ఓవైపు గులాబీ నేతలు బీసీల పట్ల కపట ప్రేమను ఒలకబోస్తూనే.. మరోవైపు తమ పార్టీ నాయకులతో బీసీ బిల్లును అడ్డుకున్నారని ఇందిరాశోభన్ ఆరోపించారు. బహుజనుల ఎదుగుదలను బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందనటానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గులాబీ నేతలు బహుజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. అలాగే.. బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని ఆమె జోస్యం చెప్పారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసిన గులాబీ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని ఇందిరాశోభన్ ఓటర్లకు పిలుపునిచ్చారు. గతంలో ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళ బీఆర్ఎస్ తమ పార్టీలో చేర్చుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి చీడపురుగులను చేరదీసి, పెంచి పోషించి, సమాజానికి కీడు చేయడమే బీఆర్ఎస్ అసలు నైజమని ఇందిరాశోభన్ విమర్శించారు.

# హోలీ పండుగపై చంద్రగ్రహణం ప్రభావం..!



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** హోలీ 2026 తేదీపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. దీనికి ప్రధాన కారణం మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా, కామ దహనం, హోలీ తేదీల విషయంలో భిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చంద్రగ్రహణం మరియు సూతక కాలం కారణంగా మార్చి 3న రంగుల పండుగ నిర్వహించడం శాస్త్రపరంగా సముచితం కాదని పండితులు చెబుతున్నారు. అందుకే దేశవ్యాప్తంగా మార్చి 4, 2026 (చైత్ర కృష్ణ పక్ష ప్రతిపద)న హోలీ జరుపుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# ప్రణీత్‌రావు డీఎస్పీ హోదా రద్దు

- ఇన్‌స్పెక్టర్ స్థాయికి తగ్గిస్తూ హోంశాఖ ఉత్తర్వులు
- ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు నిందితుడి వివాదాస్పద యాక్సిలరేటెడ్ పదోన్నతిని తొలగిస్తూ నిర్ణయం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక నిందితుడు, ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న దుగ్యాల ప్రణీత్‌రావు డీఎస్పీ హోదాను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డీఎస్పీగా పదోన్నతి పొందిన అనంతరం ప్రొబేషన్ కాలం లో విధుల దుర్వినియోగానికి పాల్పడిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.వి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గతంలో ప్రణీత్‌రావుకు కల్పించిన యాక్సిలరేటెడ్ పదోన్నతి రద్దయినట్లయింది. ఇకపై ఆయన ఇన్‌స్పెక్టర్‌గానే కొనసాగనున్నారు. సాధార ణంగా తీవ్రవాద,ఉగ్రవాద కార్యకలాపాల అణచివేతలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు మాత్రమే యాక్సిలరేటెడ్ పదోన్నతి కల్పించే విధానం రాష్ట్రంలో అమల్లో ఉంది. అలాంటి కార్యకలాపాల్లో పనిచేయక పోయినా ప్రణీత్‌రావుకు డీఎస్పీగా పదోన్నతి కల్పించడం అప్పట్లో కలకలం రేపింది. 2007 ఎస్సై బ్యాచ్‌లో దాదాపు 300 మంది ఉండగా.. ఒక్క ప్రణీత్‌రావుకు మాత్రమే డీఎస్పీగా పదోన్నతి కల్పించడం వివాదానికి దారితీసింది. కేవలం ఫోన్ అక్రమ ట్యాపింగ్‌కు పాల్పడినందుకే ప్రణీత్‌రావును అందలం ఎక్కించారనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి.

**ప్రణీత్‌రావు ఎస్సై హోదాలో 2016 అక్టోబరు 24న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)కు బదిలీ అయ్యారు.**

2023 డిసెంబరు 13 వరకు పనిచేశారు. అక్కడ ఉన్నప్పుడే ఇన్‌స్పెక్టర్‌గా, యాక్సిలరేటెడ్ విధానంలో డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఎస్ఐబీలో ఆయన నేతృత్వంలోనే స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్(ఎస్‌వోటీ) ఏర్పాటైంది. 2023 శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు(డిసెంబరు 4న) ఎస్ఐబీ భవనంలోని సీసీ కెమెరాలను స్విచ్ఆఫ్ చేసి, ఎస్‌వోటీ లాగర్‌రూంలోని ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లలోని 42 హార్డ్‌డిస్క్‌లు, అందులోని డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర పోషించినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. 'ఇది టీఎస్‌సీఎస్(కాండక్ట్) రూల్స్, 1964లోని రూల్ నంబర్ 3 ఉల్లంఘన కిందకు వస్తుంది. అతన్ని సస్పెండ్ చేయాలి' అని ఎస్ఐబీ అప్పటి డీఐజీ సూచన మేరకు.. ఇంటెలిజెన్స్ విభాగం నాటి అదనపు డీజీపీ 2024 జనవరి 17న ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఈ క్రమంలో అదే ఏడాది మార్చి 2న ప్రణీత్‌రావును సస్పెండ్ చేశారు. దీనికితోడు మార్చి 10న ఆయనపై పంజాగుట్ట ఠాణాలో క్రిమినల్ కేసు నమోదైంది. 12న అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఈ నేపథ్యంలో పదోన్నతి రద్దు చేయాలంటూ డీజీపీ ప్రభుత్వానికి నివేదిక పంపారు. '2023 మార్చి 31న డీఎస్పీగా యాక్సిలరేటెడ్ పదోన్నతి పొందిన ప్రణీత్‌రావు.. ఏడాది తిరగకుండానే(ప్రొబేషనరీ కాలం) అధికార దుర్వినియోగానికి పాల్పడటం ద్వారా సర్వీస్ రూల్స్‌ను ఉల్లంఘించారు' అని నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా ప్రణీత్‌రావు డీఎస్పీ పోస్టును రద్దు చేశారు.

# సంపాదకీయం.. విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు



రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## "కల్వకుంట్ల కిషన్ రావు.. రేవంత్ ఉద్దీన్ సాబ్" గా మారిన

# తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమిటి?



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ రాజకీయ వాతావరణం నేడు ఒక విపరీత వ్యంగ్య దశకు చేరుకుంది. నిన్నటివరకు ఒకరిని విమర్శించిన నేతలే, అధికారంలోకి వచ్చాక అదే రాజకీయ సంస్కృతిని పునరావృతం చేస్తూ, ప్రజల ముందు తాము భిన్నమని నిరూపించడంలో విఫలమవుతున్నారు. కిషన్ రెడ్డిని "కల్వకుంట్ల కిషన్ రావు"గా ఎగతాళి చేసిన కాంగ్రెస్, బిజెపి కూడా అదే వరుసలో నేడు రేవంత్ ఉద్దీన్ సాబ్ వ్యంగ్యంగా వ్యాఖ్యలు మాట్లాడినంత మాత్రాన ప్రజల కొరిగేది ఏమీ లేదు ఎవరొచ్చినా అధికారంలోకి వచ్చాక అదే అధికార అహంకారపు భాషలో మాట్లాడుతున్నారు. ఇక రేవంత్ రెడ్డి పాలన "ప్రజాపాలన" అని చెప్పి, ప్రజల ఆశలపై రాజకీయ ప్రయోగంగా మారిందన్న విమర్శ రోజురోజుకీ బలపడుతోంది.తెలంగాణ ప్రజలు ఓటు వేస్తే అది కేవలం ఒక రాజకీయ పార్టీకి ఇచ్చే మద్దతు కాదు. అది తమ పిల్లల భవిష్యత్తుకు, తమ కుటుంబ జీవన ప్రమాణాలకు, తమ రాష్ట్ర గౌరవానికి పెట్టే విశ్వాసం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రాజకీయ ప్రకటనలు కాదుప్రజలతో కుదుర్చుకున్న సామాజిక ఒప్పందం. ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ప్రజాస్వామ్యంపై మోసం. ఈ రోజున తెలంగాణ రాజకీయ వాతావరణం అంతా ఇదే ప్రశ్న చుట్టూ తిరుగుతోందివాగ్దానాలు రాజకీయ నాటకాలుగా మారాయా, లేక పాలనా నైతికతగా నిలిచాయా?

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాజకీయ చరిత్రలో అరుదైన స్థాయిలో ఉన్నాయి. "వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు", 420 హామీలు, సంక్షేమ పథకాల వర్షం, ఉద్యోగ హామీలు, మహిళల సాధికారత, యువతకు ఉద్యోగాలుఇవన్నీ ఎన్నికల ప్రచారానికి ప్రాణంగా మారాయి. మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలు, వృద్ధులకు నెలకు రూ.2500 నుంచి రూ.4000 వరకు ఆర్థిక సహాయం, దివ్యాంగులకు పెన్షన్ రూ.6000, బీడీ కార్మికులకు పెన్షన్, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఆటో డ్రైవర్లకు చేయూతఈ హామీలన్నీ ప్రజల ఊహల్లో ఒక సామాజిక విప్లవాన్ని సృష్టించాయి. ఈ మాటలే ప్రజలను ఓటింగ్ బూత్ వరకు నడిపించాయి. "ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెడుతుంది" అన్న నమ్మకమే అధికారానికి దారి తీసింది.కానీ అధికారం వచ్చిన తర్వాత రాజకీయ భాష ఒక్కసారిగా మారిపోయింది. ఎన్నికల సమయంలో వినిపించిన ధైర్యం, అధికారంలోకి వచ్చాక వినిపించని స్థితికి చేరింది. ఖజానా ఖాళీగా ఉందని, గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, మేము వాటిని తీరుస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఇవి పూర్తిగా అసత్యాలా? కావచ్చు. కానీ అసలు ప్రశ్న అది కాదు. గత ప్రభుత్వం అప్పులు చేసిందని ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు తెలియదా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో తెలియకుండానే ఇంత భారీ వాగ్దానాలు చేశారా? లేక తెలిసినా ప్రజలను ఆకట్టుకోవడానికి మాటల మోత మోగించారా? ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన, నిజాయితీ గల సమాధానం రాలేదు.ముఖ్యమంత్రి నోట "నన్ను కోసినా నా దగ్గర డబ్బులు లేవు" అనే మాటలు వినిపిస్తే, అది ఒక సామాన్య పౌరుడి వ్యక్తిగత వేదనగా ఉండవచ్చు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతాయుత ప్రకటనగా ప్రజలు అంగీకరించలేరు. ఆ మాటల్లో పరిష్కారం లేదు, దిశ లేదు. అసహాయతను వ్యక్తం చేయడం పాలన కాదు. పాలన అంటే సంకల్పం, దిశ, కార్యాచరణ, ప్రజలకు స్పష్టమైన మార్గదర్శనం. ఆర్థిక ఇబ్బందులు ఉంటే నిజాన్ని సంపూర్ణంగా చెప్పాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. అప్పుల భారం ఎంత? నెలవారీ ఆదాయం ఎంత? ఖర్చులు ఎంత? కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎంత? సంక్షేమ పథకాలకు అవసరమైన మొత్తం ఎంత? ఇవన్నీ ప్రజల ముందుకు రావాలి. ఏ పథకం ఎప్పుడు అమలవుతుంది, ఏది దశలవారీగా జరుగుతుంది అన్న స్పష్టమైన కాలపట్టిక ఇవ్వాలి. ప్రజలు ఆలస్యం అర్థం చేసుకోగలరు, కానీ మోసాన్ని అంగీకరించరు.ఇక మరో వైపు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు జరుగుతున్న చారిత్రక అన్యాయంగా మారింది. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలపై వెనక్కి తగ్గితే, మరో పక్క కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పద్ధతిగా నిర్లక్ష్యం చేస్తోంది. పదేళ్లు గడిచినా తెలంగాణకు రావాల్సిన కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఇంకా ఫైళ్లలోనే నలుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ దశల్లో కేంద్రానికి సమర్పించిన ప్రతిపాదనల సంఖ్యను చూస్తే, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ఆశించిన సహకారం ఎంత కీలకమో అర్థమవుతుంది.హైదరాబాద్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైనది. సుమారు 350 కిలోమీటర్ల పొడవునా చేపట్టాల్సిన ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి భారీ ఆర్థిక సహాయం కోరబడింది. అలాగే ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌ను కలుపుతూ ప్రతిపాదించిన రేడియల్ రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు, హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, డ్రై పోర్ట్‌గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వంటి ప్రతిపాదనలు రాష్ట్రవ్యాప్తంగా జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రూపొందించినవి. అదేవిధంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, వరంగల్ మామునూర్ వంటి ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి, కొత్త రైల్వే లైన్లు వంటి అంశాలు తెలంగాణలో ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు ఎంతో కీలకం. కానీ ఇవన్నీ కేంద్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం తెలంగాణకు ప్రత్యేక హామీలను, ప్రత్యేక బాధ్యతలను కేంద్రంపై మోపింది. కానీ ఆ చట్టం



ఆమోదం పొందినప్పటి నుంచి ఇప్పటివరకు కేంద్రం ఆ హామీలను అమలు చేసిన తీరాన్ని పరిశీలిస్తే, తెలంగాణను ఒక ప్రత్యేక సందర్భంగా కాకుండా, ఒక సాధారణ రాష్ట్రంగా కూడా చూడడం లేదన్న అనుమానం బలపడుతోంది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు చేసిన అవమానం. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌కు సంబంధించిన హామీలపై కనీస ప్రస్తావన కూడా లేకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి బహిర్గతం చేసింది.

ప్రతి బడ్జెట్ ముందు తెలంగాణ ప్రజలు ఆశపడతారు. ప్రతి బడ్జెట్ తర్వాత నిరాశ చెందుతారు. ఇది ఒక రాజకీయ రొటీన్‌గా మారిపోయింది. కేంద్ర బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యేసరికి తెలంగాణ ప్రజల మనసుల్లో ఉప్పొంగిన ఆశలు మాయమై, నిరాశగా మారడం ఒక చరిత్రగా మారిపోయింది. ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ప్రశ్న. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అంటే, ఒక ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని నిర్లక్ష్యం చేయడమే.తెలంగాణకు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా, కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలం కావడం బీజేపీ నాయకుల వైఫల్యమే. అభివృద్ధి కోసం కేంద్రాన్ని ప్రశ్నించలేని నేతలు ప్రజల ముందు సమాధానం చెప్పాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం "కేంద్రం ఇవ్వలేదు" అంటుంది. కేంద్ర ప్రభుత్వం "రాష్ట్రం ప్రాజెక్టులు ఇవ్వలేదు" అంటుంది. ఈ మాటల యుద్ధంలో నలిగేది తెలంగాణ ప్రజలే. రాజకీయ పక్షాల మధ్య నిందారోపణలు పెరిగితే, ప్రజల జీవితం మెరుగుపడదు.తెలంగాణ ఉద్యమం కేవలం పరిపాలనా మార్పు కోసం జరిగిన ఉద్యమం కాదు. అది ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలపై తిరుగుబాటు. అది ఒక ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆత్మగౌరవ ఉద్యమం. అందుకే తెలంగాణకు జరుగుతున్న ప్రతి అన్యాయం ప్రజల ఆత్మగౌరవంపై దాడి. ప్రజలు ప్రశ్నిస్తే అది వ్యతిరేకత కాదు. అది ప్రజాస్వామ్య హక్కు. ప్రజలు ఓటు వేసింది అధికారానికి కాదుబాధ్యతకు.ప్రజాస్వామ్యంలో అధికారానికి నైతిక బాధ్యత ఉంటుంది. ప్రజల విశ్వాసం మీద నిలబడిన ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలి. వాగ్దానాల మాలలతో అధికారంలోకి వచ్చి, తర్వాత చేతులు ఎత్తేయడం ప్రజాస్వామ్యానికి చేసిన అత్యంత పెద్ద మోసం. తెలంగాణ ప్రజలు కోపంతో కాదు, అవగాహనతో, ఆత్మగౌరవంతో ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు రాజకీయ సమాధానాలు కాదుపాలనా సమాధానాలు కావాలి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పారదర్శకత అవసరం. అప్పులు, ఆదాయం, ఖర్చులపై ప్రజలకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలి. సంక్షేమ పథకాల అమలుకు కాలపట్టిక ప్రకటించాలి. కేంద్రంపై చట్టపరమైన ఒత్తిడి తీసుకురావాలి. తెలంగాణకు ప్రత్యేక అభివృద్ధి మిషన్ అవసరం. ప్రజలతో నిరంతర సంభాషణ పాలనకు అవసరం. ప్రజలు ఆలస్యం అర్థం చేసుకుంటారు, కానీ నిర్లక్ష్యాన్ని అంగీకరించరు.తెలంగాణ ప్రజలు ఎవరి దగ్గరా అడుక్కోవడానికి వినతిపత్రాలు ఇవ్వలేదు. వారు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించారు. ఓటు అంటే దయ కాదు, అది ప్రజల సార్వభౌమాధికారం. ఓటు అంటే ప్రజలు ఇచ్చిన అధికారం, ఆ అధికారానికి ప్రతిఫలం ప్రజాప్రయోజనాల కోసం జరిగే పాలన. ప్రజల విశ్వాసాన్ని రాజకీయ లాభాల కోసం వినియోగించుకుని, అధికారంలోకి వచ్చాక బాధ్యతల నుంచి తప్పుకోవడం ప్రజాస్వామ్యానికి చేసిన అత్యంత పెద్ద మోసం. ప్రజాస్వామ్యంలో నాయకులు పాలకులు కాదు, ప్రజల సేవకులు. సేవకులుగా ఉండాల్సిన వారు స్వాములుగా మారడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన పరిణామం.తెలంగాణ ప్రజలు తాము ఇచ్చిన అధికారాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజల ఆత్మగౌరవ స్వరం మరింత బలంగా వినిపిస్తోంది. అది కేవలం రాజకీయ విమర్శ కాదు. అది సామాజిక చైతన్యం, చారిత్రక అవగాహన, ప్రజల అంతర్గత న్యాయభావన నుంచి ఉద్భవించిన స్వరం. ఆ స్వరం రాజకీయ శబ్దం కాదు. అది చరిత్ర తీర్పు. ప్రజల ఓటు ద్వారా ఏర్పడిన ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా ఉండాలి అనే చరిత్రాత్మక సత్యాన్ని ఆ స్వరం గుర్తుచేస్తోంది.ఈ తీర్పు ముందు ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి నేత, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ సమాధానం చెప్పాల్సిందే. ప్రజల జీవితాలపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే వారు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలి. ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లెక్కలకే పరిమితమవడం ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధం. ఇక ముందు ప్రజల తీర్పు మరింత స్పష్టంగా వ్యక్తమవుతుంది. మున్సిపాలిటీ ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తమ ఓటు ద్వారా తమ నిర్ణయాన్ని తెలియజేస్తారు. ప్రజల ఓటు కేవలం రాజకీయ మార్పుకు సాధనం కాదు, అది చరిత్రను మలిచే శక్తి. ఆ శక్తిని తెలంగాణ ప్రజలు వినియోగిస్తారు. ప్రజాస్వామ్యంలో చివరి తీర్పు ఎల్లప్పుడూ ప్రజలదే అని నాయకులు గుర్తు ఎరగాలి.

## ఆరుట్లలో మత రామాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు

**మాత రామాబాయి అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 7:**
మంచాల మండలం ఆరుట్లగ్రామంలో మత రామాబాయి అంబేద్కర్ జయంతిసందర్భంగా గ్రామ పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ వార్డుసభ్యులు అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మత రామాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతి వేడుక లు ఘనంగానిర్వహించారు ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పం చ్ నూకంరాజుముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశంలోని సబ్బండ వర్గాల విముక్తి కోసం తన కడుపున పుట్టిన బిడ్డలు ఒక్కొక్కరు నేలరాలి పోతున్న కోట్లాదిమంది భారతీయుల బిడ్డల కో సం తన సొంత బిడ్డలను త్యాగంచేసిన త్యాగమూర్తి మత రామాబాయి అంబేద్కర్ అని అన్నా రు ప్రతి పౌరుడు మత రామాబాయిఅంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి అని అన్నారుఈ కా ర్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకలవెంకటేష్.గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ అనంగల్ల జగన్నాథం మంకుమమతా వినోద్ మంద మాధవి మో హన్ రెడ్డి పున్నం రాము రావుల జంగయ్య మానిపాటి భానుప్రసాద్ మాడుగుల బాలమని కృష్ణ గౌడ్ మొర్రిపద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారిమన్నెమ్మ సాతిరిసత్యం గ్రామపం చాయతీ కరోబార్ సాతిరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారుదు.

## తెల్లాపూర్ లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కాళ్లతో తన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ డిమాండ్**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
సమ సమాజ స్థాపన కోసం దళితులు బలహీన వర్గాలు మరియు అంటరాని వర్గాల ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నీ త్యాగం చేసిన మహాత్మా జ్యోతి బాపులే విగ్రహాన్ని తన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని అస్పృశ్యత అంటరానితనం పారద్రడానికి విద్యయే ప్రధాన భూమిక అని గ్రహించి విద్య ద్వారానే అణగారిన వర్గాల బ్రతుకులు మారుతాయని స్వయంగా తన భార్యకు విద్యను నేర్పి పాఠశాలలను ఏర్పాటు చేసి కొత్త ఒరవడికి నాంది పలికారని అన్నారు. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

## ఆనంద్ నగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మేడ్చల్ జిల్లా (ప్రతినిధి/ఉప్పల్ వెలుతురు) ఫిబ్రవరి 07:**
ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకనగర్ డివిజన్ లోని ఆనంద్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక ప్రక్రియ కాలనీ వాసుల సమక్షంలో పెద్దలు రఘుపతి గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, బాల భాస్కర్, బిక్షపతి సమక్షంలో ఈ రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా వంగాల వెంకటేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ గా సుదుగు భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ గా పేరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా అయిలి మధు గౌడ్, మరియు కోల సతీష్ కుమార్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. అంతేకాకుండా కమిటీ లో జాయింట్ సెక్రటరీ, ఆర్గనైసింగ్, అడ్వైజరీ కమిటీ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబెర్లను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వంగాల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, కమిటీ సభ్యులతో చర్చించి ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ లు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి లో అందరం సహకరిస్తామని, కలిసి కట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నల్గొండలో ఘనంగా లింగాల అక్షయ్ కుమార్ నిశ్చితార్థం టీఎన్‌జీవోస్ జిల్లా నాయకుల హాజరు



**నల్లగొండ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 07:**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మెడ్చల్‌మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్, జిల్లా కార్యదర్శి బి. భరత్ కుమార్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మెడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి లింగాల అక్షయ్ కుమార్ గారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నల్గొండలోని అలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కోశాధికారి శేష సాయి గిరికాంత్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, మెడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీమెజార్టీతో గెలిపించాలి

**హస్తం మన నేస్తం తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్రమంత్రి సీతక్క**





**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 7:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని శాస్తగార్డెన్ లోఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డిగారి అధ్యక్షతన. నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనంకి ముఖ్యఅతిధిగా తెలంగాణరాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క భువనగిరి పార్లమెంట్ సభ్యులుచామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రమంత్రి సీతక్కమా ట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసారథ్యంలో తెలంగాణదినదినా అభివృద్ధి చెందుతుంది ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేసిండు బిఆర్ఎస్ బీజేపీ నాయకులు చీకటి ఒప్పందలు కు దుర్చుకుని ముఖ్యమంత్రి పైప్రభుత్వంపై అబద్దలను ప్రచారం చేస్తున్నారు ప్రతిపక్షా లుఅబద్దలానే అస్త్రాలుగా వాడుతున్నాయి అభివృద్ధి మీదనే మాఆరాటం రాష్ట్రప్రభుత్వం



సంక్షేమం అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉంది అప్పుల రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నాము ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలి పించండి10సం వత్సర కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంచేసింది ఏమిలేదుఇబ్రహీంపట్నంలో కనీసం ఒక ప్రభుత్వఆ సుపత్రినికూడా కట్టించలేక పోయారు కూని ఆపరేషన్ తో ఆడబిడ్డల ప్రాణాలను నుబలితీసుకున్నారు ప్రజాపాలనలోఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృషితో నేడు ఇబ్రహీంపట్నంలో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కాబోతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి అభివృద్ధికిబా టలువేయండి కాంగ్రెస్ ప్రభుత్వంలోమహిళలకు పెద్దపీట వేశాము మహిళలకు వడ్డిలేనిరుణాలను ఇచ్చివడ్డీలు ప్రభుత్వం బ్యాంకులకు. కడుతుంది మహిళలకు చక్కటి చీర లనుఇచ్చాముపేద వాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చము ఇందిరమ్మ ఇండ్లకు5లక్షలతో పాటుమహిళా సంఘాలతో ముందుగానే 2 లక్షలవరకు రుణాలనుఇప్పిస్తున్నాం కెసిఆర్ హయాంలో ఒక్కరే షన్ కార్డు కూడాఇవ్వలేదు ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాముఅ న్నారు ఈకార్యక్రమంలోఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజాప్ర తినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొత్త ఉత్సాహం... నిజాయితీ గల పాలన...

## ఒక్క అవకాశం ఇవ్వండి.. మార్పు చేసి చూపిస్తా

**- 1వ వార్డు అభివృద్ధికి కంకణబద్ధుడిని...**

**- కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రోళ్ల ఆనంద్ రావు**



**శంకర్ పల్లి, ఫిబ్రవరి 07 (వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ తరపున 1వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎర్రోళ్ల ఆనంద్ రావు తన వార్డులో ఇంటింటి ప్రచా రాన్ని వేగవంతం చేశారు. "మీ నమ్మకం నా బాధ్యత" అనే ప్రధాన నినాదంతో ఆయన ప్రజల మనసు గెలుచుకుంటున్నారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తున్న ఆనంద్ రావు మాట్లాడుతూ.. గత పాలకుల పాలన లో 1వ వార్డు అభివృద్ధిలో వెనుకబడి ఉందని, ఆ లోటును భర్తీ చేయడానికి



తాను కంకణబద్ధుడనై ఉన్నానని తెలిపారు. అవినీతి లేని, నిజాయితీతో కూడిన పాలనను ప్రజల కు అందించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. యువతకు ఉన్న కొత్త ఉత్సాహంతో, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే కాలే యాదయ్య అడుగుజాడల్లో..**

స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య నాయకత్వంలో, వారి అడుగులో అడుగు వేస్తూ వార్డుకు భారీగా నిధులు తీసుకువస్తానని ఆనంద్ రావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకా రంతో వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, రోడ్లు పారిశుధ్య సమస్యల కు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**మార్పు కోసం ఒక్క అవకాశం!**

చాలా కాలంగా మార్పు కోసం ఎదురుచూ స్తున్న 1వ వార్డు ప్రజలు. ఈసారి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని" ఆయన కోరారు. తనను గెలిపిస్తే వార్డును ప్రగతి పథంలో నడిపించి, రాష్ట్రంలోనే ఒక ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దు తానని వాగ్దానం చేశారు. అభివృద్ధి అంటే మాటల్లో కాదని, చేతల్లో చూపిస్తానని ఓటర్లకు విన్నవించారు. ఇంటింటికి వెళ్తున్న అభ్యర్థికి స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందించి విజయం మీదే అనే ధీమా ఇస్తున్నారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆనంద్ రావుకు బ్రహ్మరథం పట్టారు.

## ఇస్నాపూర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి ఫిబ్రవరి 07 వెలుతురు:**
మున్సిపల్ ఎన్నికల వేళ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో రాజకీయ వేడి మరింత పెరిగింది. టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం శనివారం పాశ మైలారంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన 19వ వార్డు అభ్యర్థి లచ్చగౌని సరిత సుధాకర్ గౌడ్, 20వ వార్డు అభ్యర్థి జ్యోతి లక్ష్మారెడ్డి లకు మద్దతుగా పర్యటించి ఓటర్లను కలిశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత విద్యుత్, అర్హులైన



రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రూ.500కే వంటగ్యాస్ సరఫరా వంటి పథకాలు ప్రజలకు ఊరటనిస్తున్నాయని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇళ్లు' అందించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యాని కే ప్రజలు మద్దతు ఇవ్వాలని డా. సత్యం శ్రీరంగం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భవాని గౌడ్, టి. శ్రీనివాస రెడ్డి, మోతే రాములు, శంకర్, సిహెచ్ రాములు, ఈశ్వర్, కృష్ణ రాజపుత్, గోవింద్ తదితర స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరాశ్రయురాలికి ఆశ్రమం కల్పించిన పాపన్న గౌడ్ అధికారుల అభినందనలు

**కూకట్ పల్లి పిబ్రవరి 07 వెలుతురు:**
నిరాశ్రయుల పట్ల మానవత్వంతో స్పందిస్తూ సేవాభావాన్ని చాటిన ఆల్విన్ కాలనీ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్‌ను అధికారులు, స్థానికులు అభినందించారు. కూకట్పల్లి పరిధిలోని దీన్ దయాల్ నగర్ బస్తీలో గత ఐదేళ్లుగా రోడ్లపైనే జీవనం గడుపుతున్న నిరాశ్రయురాలు రహీమాబీకి ఆశ్రయం కల్పించడంలో పాపన్న గౌడ్ కీలక పాత్ర పోషించారు. బస్తీ వాసుల కథనం ప్రకారం, రహీమాబీ (వయస్సు సుమారు 5560 సంవత్సరాలు) ఆరోగ్యం బాగున్న రోజుల్లో కాయకష్టం చేసుకుని అదే బస్తీలో అద్దె ఇంట్లో జీవనం సాగించేది. ఐదేళ్ల క్రితం ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో పని చేయలేని పరిస్థితి ఏర్పడింది. సరైన ఆదాయం లేకపోవడంతో అద్దె చెల్లించలేదన్న కారణంతో ఆమెను ఇంటి నుంచి బయటకు పంపించడంతో, దిక్కుతోచని స్థితిలో రోడ్లపైనే నివసించాల్సి వచ్చింది. వర్షం, ఎండను లెక్కచేయకుండా రోడ్లపైనే నిద్రిస్తూ, స్థానికులు పెట్టిన ఆహారంతో జీవనం సాగిస్తున్న రహీమాబీ పరిస్థితిని చూసి చలించిన బస్తీ వాసులు, "ఈమె పరిస్థితిని ఇక చూడలేకపోతున్నాం, ఏదైనా ఆశ్రమంలో చేర్చండి" అంటూ ఆల్విన్ కాలనీ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన పాపన్న గౌడ్, ఈ విషయాన్ని కూకట్పల్లిలోని అమర ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్లి, సమన్వయం చేసి రహీమాబీని ఆశ్రమానికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈరోజు ఆమెను అమర ఫౌండేషన్



ఆశ్రమానికి తరలించి నివాసం, ఆహారం, సంరక్షణ కల్పించారు. ఇన్ని రోజులుగా రహీమాబీకి ఆహారం అందిస్తూ ఆదుకున్న స్థానిక మహిళలు, ఆమెను ఆశ్రమానికి తీసుకువెళు _న్న సమయంలో కన్నీరు పెట్టుకోవడం అందరినీ కలచివేసింది. వారి మానవత్వం, పాపన్న గౌడ్ సేవాభావం కలిసి ఒక నిరాశ్రయురాలికి కొత్త జీవితం అందించిన ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, "మానవసేవే మాధవసేవ. దేవుడు ఎక్కడో కాదు ఆపదలో ఉన్న సాటి మనిషికి చేయూతనిచ్చే చేతుల్లోనే దేవుడు ఉంటాడు" అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవాభావాన్ని పెంపొందించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## 35 వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న బి ఆర్ ఎస్ అభ్యర్థిని పోలీస్ సంపూర్ణ కృష్ణాజిరావ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 7**
శనివారం నాడు కామారెడ్డి పట్టణంలోని 35 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థిని పోలీస్ సంపూర్ణ కృష్ణాజిరావు జోరుగా ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్గా పోటీ చేస్తున్న సంపూర్ణ కృష్ణాజిరావు కారు గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గతంలో కౌన్సిలర్ గా గెలిచి వార్డు అభివృద్ధి చేశానని మళ్ళీ ఓటు వేసి గెలిపించి 2 వ సారి అవకాశం ఇచ్చి మున్సిపల్ కౌన్సిల్ కు పంపితే మోడల్ వార్డు గా తీర్చిదిద్దుతానని ఓటర్లకు చెపుతూ ప్రచారం చేస్తున్నారు.

## 8 వ వార్డు లో బి జే పి కౌన్సిలర్ అభ్యర్థి శ్రీదర్ రెడ్డి ప్రచారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 7**
శనివారం రోజున కామారెడ్డి పట్టణంలోని 8 వ వార్డు లో బి జే పి కౌన్సిలర్ అభ్యర్థి శ్రీదర్ రెడ్డి జోరుగా ఇంటింటి ప్రచారం చేశారు.ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మున్సిపల్ లో పేరుకుపోయిన సమస్యలను,వార్డులో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరిస్తానని ఈ వార్డుకు ఒక మంచి పేరు అంటే ఒకప్పుడు ఇప్పుడు హౌసింగ్ బోర్డు అని అందమైన వార్డుగా ఉండేది కానీ ప్రస్తుతం సమస్యల నిలయమైంది. ఇవన్నీ తీర్చి అభివృద్ధి చెందిన వార్డుగా మారాలంటే బీజేపీ పార్టీ అభ్యర్థి ఐన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## పురం సుభాష్ కు ఘన నివాళులు

**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 7:**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మాజీ జర్నలిస్ట్ సోదరుడు పురం సుభాష్ అకాల మరణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, వార్డు సభ్యులు బకరం జనార్ధన్ పరామర్శించిన అనంతరం వారికి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పివిసి న్యూస్ ఛానల్ చైర్మన్ సంతోష్ కుమార్, సత్యనారాయణ, రాధారపు రమేష్, చింత లక్ష్మణ్, గర్దాసు వెంకటేశ్వర్లు, శాంతి కుమార్, లింగాల ముత్తయ్య పాల్గొన్నారు.

## 12వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి మొహీద్ పటేల్ ప్రచారం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 07 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 12వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి న్యాయవాది మొహీద్ పటేల్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి, పతంగ్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మొహీద్ పటేల్ మాట్లాడుతూ, 2020 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ, అప్పటి నుంచే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. వార్డులోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. 12వ వార్డు ఓటర్లపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, ఈసారి ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సేవే తన లక్ష్యమని, గెలుపొందిన తర్వాత మరింత బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఒక్కసారి ఛాయిస్ ఇవ్వండి..

# అభివృద్ధి చేస్తా..



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 07 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఫరిదా బేగం జావీద్ ఇంటింటి ప్రచారంలో అపూర్వ ఉత్సాహంతో ముందుకు సాగుతూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు.ప్రతి గడపను తడుముతూ, ప్రతి కుటుంబంతో ఆత్మీయంగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వాటికి శాశ్వత పరిష్కారాలు అందిస్తామని హామీ ఇస్తుండటంతో ఆమెకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది.ప్రచారంలో భాగంగా తాగునీటి సమస్యల పరిష్కారం,పారిశుధ్య మెరుగుదల,మెరుగైన రహదారులు,వీధి లైట్లు, మహిళలుయువత సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఫరిదా బేగం జావీద్ స్పష్టం చేశారు.13వ వార్డు అభివృద్ధి జరగాలంటే"ఎయిర్ కండిషన్ గుర్తుకే మన ఓటు"అంటూ ఓటర్లను ఆకట్టుకునేలా పిలుపునిస్తున్నారు.ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నారు. నిజాయితీ,సేవాభావం,అభివృద్ధి పట్ల ఉన్న స్పష్టమైన దృక్పథమే ఫరిదా బేగం జావీద్ బలమని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు."ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేసి 13వ వార్డు అభివృద్ధికి బాట వేయుదాం ఫరిదా బేగం జావీద్‌ను ఘనంగా గెలిపిద్దాం" అనే నినాదంతో ప్రచారం రోజురోజుకీ మరింత ఉధృతంగా కొనసాగుతుంది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**- జగిత్యాల ప్రచారంలో ఉత్తమ్ ధీమా**



జగిత్యాల,ఫిబ్రవరి7 **వెలుతురు**):
త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లాలో మంత్రి ఉత్తమ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు నామమాత్రపు నిధులే వచ్చాయని అన్నారు. 2014 రాష్ట్ర విభజన హామీల నిధులు ఇప్పటివరకు రాలేదని.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తోందన్న ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేయడానికి మునుముందు వేల కోట్లతో ప్రతిపాదనలు చేయబోతున్నామని తెలిపారు. రాను రాను తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలను అభివృద్ధి చేయడానికి బ్జడెట్?లో వేలకోట్లతో ప్రతిపాదనలు పెట్టి రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు.

# డ్రగ్ అడిక్టుల్ని టార్గెట్ చేసిన మెడికల్ షాప్ యజమానులు

- బయటపడ్డ ట్రామడాల్, ఆల్ప్రాజోలామ్ అక్రమ విక్రయాలు
- మర్రిపెడలో డీసీఏ దాడులు.. పాల్వంచలో లేబుల్ మోసం



**వెలుతురు మహబూబాబాద్ / పాల్వంచ ఫిబ్రవరి 07:**
డబ్బుల కోసం డ్రగ్ అడిక్టుల జీవితాలతో చెలగాటమాడుతున్న మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అలవాటు చేసే ప్రమాదకర మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న మెడికల్ షాప్‌ను డీసీఏ అధికారులు పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మారిపెడ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌లో ఫిబ్రవరి 6న ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. షాప్ నిర్వాహకుడు



ఉపేందర్ మాలోత్ డ్రగ్ అడిక్టులకు ట్రామడాల్ ఇంజెక్షన్లు, ట్రామడాల్ ట్యాబ్లెట్లు, ఆల్ప్రాజోలామ్ వంటి అలవాటు చేసే మందులను ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రిస్క్రిప్షన్ అడగకుండానే మందులు ఇవ్వడం, అమ్మకాల బిల్లులు లేకపోవడం, తప్పనిసరిగా నిర్వహించాల్సిన రిజిస్టర్లు లేకపోవడం వంటి పలు ఉల్లంఘనలు బయటపడ్డాయి. దీంతో అధికారులు సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. డీసీఏ అధికారులు మాట్లాడుతూ, ట్రామడాల్, ఆల్ప్రాజోలామ్ లాంటి మందులు మత్తు కోసం వాడితే వ్యసనంగా మారుతాయని తెలిపారు. ఇవి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఫిట్స్, కోమా, చివరికి ప్రాణాలకే ప్రమాదంగా మారే పరిస్థితులు తీసుకొస్తాయని హెచ్చరించారు. ఇలాంటి మందులను అక్రమంగా అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు.

### పాల్వంచలో మరో మోసం




ఇదే సమయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌లో డీసీఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్టిట్యూషనల్ సప్లైకి మాత్రమే ఉద్దేశించిన మందులను లేబుల్ మార్చి సాధారణ విక్రయానికి ఉంచినట్టు గుర్తించారు. "For Institutional Supply Only" అని ఉండాల్సిన లేబుల్‌ను తొలగించి, ప్రజలకు అమ్మే ప్రయత్నం చేసినట్టు తేలింది. తయారీ సంస్థను సంప్రదించగా, లేబుల్ మార్పిడి జరిగినట్టు నిర్ధారణ కావడంతో అధికారులు స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు.
డబ్బుల కోసం నిబంధనలను పక్కనపెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని డీసీఏ అధికారులు హెచ్చరించారు. ఇన్‌స్టిట్యూషనల్ సప్లై మందుల నిల్వ, లేబుల్ మార్పిడి రెండూ నేరాలేనని, దీనికి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రతిపక్షాల అడ్డంకులు

**- గ్రామ అభివృద్ధికి ఆటంకం సరికాదు : సర్పంచ్ కొండమ్మ**





**గుండాల, ఫిబ్రవరి 07 (వెలుతురు):**
గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం వివాదాస్పదంగా మారింది. గ్రామ అభివృద్ధికి కీలకమైన పంచాయతీ భవన నిర్మాణ పనులను కొందరు ప్రతిపక్ష నేతలు, వార్డు సభ్యులు అడ్డుకోవడం సమంజసం కాదని గ్రామ సర్పంచ్ మద్దెపురం కొండమ్మ తీవ్రంగా విమర్శించారు.ఇరిగేషన్ శాఖ ఏఈ సర్వే చేసి సూచించిన స్థలంలోనే పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించామని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు సులభంగా అందించేందుకు ఈ భవనం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాల్సిన సమయంలో రాజకీయ కారణాలతో పనులను అడ్డుకోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు సికం ప్రాంతంలో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టిన విషయాన్ని, ఊరకుంటలో డంపింగ్ యార్డ్ నిర్మాణ విషయాలను ఈ సందర్భంగా సర్పంచ్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా కొనసాగాల్సిన అవసరం ఉందని, ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి రావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అండెం ప్రశాంత్ రెడ్డి, కప్పర కనకా రెడ్డి, అండేం లక్ష్మారెడ్డి, జిట్టే సత్తయ్య, రాజశేఖర్ రెడ్డి, బుసిగంపుల కిష్టయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప**







**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 07 :**
సంగారెడ్డి జిల్లా :- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప నారాయణఖేడ్ పట్టణంలోని 15వ వార్డు పట్నం లలిత మాణిక్ గర్ల గెలుపు కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగప్ప మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 15 వార్డులను కూడా గెలుపు దిశగా పయనిస్తుందని నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికై భారతీయ జనతా పార్టీ ముందుంటుందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు సంబంధించిన ఏ నిధులు కూడా కేటాయించకుండా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రత్యేకత ప్యాకేజీలతో అభివృద్ధి చిందే విధంగా ఉంటుందని అందుకే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మా అభ్యర్థులను నేర్పించగలరని మా యొక్క మనవి చేశారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్. బిజెపి జిల్లా కార్యదర్శి అరుణ్ రాజ్. భారతీయ జనతా యువమోర్చా నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్. పోతనపల్లి ఉప సర్పంచ్ పండరి. అశోక్. ఏక్ నాథ్. రవి యాదవ్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించండి

**- కడియం**

**జనగామ,ఫిబ్రవరి7 వెలుతురు):**
కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్‌ఘనపూర్‌లో మున్సిపల్ ఎన్నికల్లో 16, 17, 18వ వార్డు కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలను చేపటళట్టిందన్నారు. అందువల్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

## జనసేన తరపున గబ్బర్ టీమ్ ప్రచారం

**మెట్‌పల్లి,ఫిబ్రవరి7 వెలుతురు):**
ఒక్కసారి జనసేన పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చి గ్లాస్ గుర్తును గెలిపించాలని గబ్బర్ సింగ్ బృందం శనివారం ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పురపాలక పరిధిలోని పలు వార్డులలో గబ్బర్ సింగ్ బృందం పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ బృందానికి చెందిన సాయి బాబా, రమేష్, రిమ్సన్ రాజేష్, మహేష్ ప్రచారంలో పాల్గొని ఓట్లు వేయాలని కోరారు. అనంతరం వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

## సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి

**సిద్దిపేట,ఫిబ్రవరి7 వెలుతురు):**
సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలం కూటిగల్, భైరన్‌పల్లి శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మద్దూర్ మండలం లధ్నూర్, అమ్మాపూర్ గ్రామాల్లో పులి.. లేగ దూడలపై దాడిచేసి చంపడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.. పులి పాదముద్రలను పరిశీలించారు. పులి పాదముద్రల ఆధారంగా యాదాద్రి జిల్లా నుంచి సిద్దిపేటలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులు గుర్తించారు. దూల్మిట్ట, మద్దూర్ మండలాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళ బయటకు రావొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

# జహీరాబాద్ 4వ వార్డులో బీజేపీ దూకుడు ప్రచారం

## మంజుల నరసింహ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ర్యాలీ...

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో మునిసిపల్ ఎన్నికల ప్రచారం ఉద్ధృతంగా కొనసాగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ పార్టీ బలపరిచిన



అభ్యర్థి బసంత్ పూర్ మంజుల నరసింహ రెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి వార్డంతటా భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచార ర్యాలీ వార్డులోని ప్రధాన వీధులు, కాలనీల్లో సాగుతూ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రచారంలో భాగంగా వ్యాపారులు, దుకాణదారులు, స్థానిక ఓటర్లను నేరుగా కలుసుకుంటూ కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 4వ వార్డు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధే ప్రాతిపదికగా ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పాలనలో 4వ వార్డు నిర్లక్ష్యానికి గురైందని, ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని మంజుల నరసింహ రెడ్డి విమర్శించారు. మరోసారి అదే పార్టీల మోసపూరిత రాజకీయాలకు అవకాశం ఇవ్వవద్దని, పారదర్శకతతో కూడిన అభివృద్ధి పాలన కోసం బీజేపీకి మద్దతు



ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 4వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత, సీసీ రహదారుల నిర్మాణం, పారిశుధ్య పనులు, పేదలు-మధ్యతరగతి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని ఎన్నికల హామీలుగా ఆమె ప్రకటించారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించి కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో 4వ వార్డు ఫలితం కీలకమని, ప్రజల తీర్పుతో మార్పు సాధ్యమవుతుందని బీజేపీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన హైడ్రా



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తోన్న హైడ్రా ఇప్పుడు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి శనివారం ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. సెలవు రోజులు మినహా ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు హైడ్రా వెల్లడించింది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న నగర ప్రజలు 040-29565750, 040-29565759 నెంబర్ లకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది.

# ఆస్ట్రేలియా బాటలో భారత్.. పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం?



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
చిన్నారులను డిజిటల్ వ్యసనం నుంచి రక్షించేందుకు కేంద్రశీ వారికి ప్రభుత్వం కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి వయో పరిమితులు విధించే అంశంపై ప్రస్తుతం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలోని సూచనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఐసీఏఎన్ఎన్ సదస్సులో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే పిల్లల కోసం ప్రత్యేక వయో నిబంధనలు అమలు చేస్తున్నాయి. అదే తరహాలో భారత్‌లోనూ వయసు ధ్రువీకరణను తప్పనిసరి చేసే బాధ్యతను సోషల్ మీడియా సంస్థలకే అప్పగించే అవకాశం ఉంది. ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం, హానికరమైన కంటెంట్ వల్ల చిన్నారుల మానసిక స్థితి దెబ్బతింటోందని, ఇటీవలి ఘజియాబాద్ ఘటనలే ఇందుకు ఉదాహరణని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ టీచింగ్‌ను తగ్గించి, పిల్లలకు సులువైన విద్యా పరికరాలను అందించాలని ఆర్థిక సర్వే సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్, గోవా వంటి రాష్ట్రాలు కూడా సొంతంగా వయసు నిబంధనలు తెచ్చే ఆలోచనలో ఉండటం విశేషం. చీఫ్ ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ కూడా డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# ఆధిపత్య పోరు కావాలా..అభివృద్ధి కావాల?

- తూప్రాన్‌లో నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కు
- మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు



**గజ్వేల్,ఫిబ్రవరి7 వెలుతురు :**
తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని మండిపడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. తూప్రాన్ అభివృద్ధిని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డలకు నీటి కష్టాలను తీర్చారని తెలిపారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది, ఆర్డీవో ఆఫీస్ తెచ్చింది, ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లు.. కానీ ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారిందని అన్నారు. పది లక్షలు లేని భూమిని కోటి రూపాయలు చేసింది కేసీఆర్. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని హరీశ్‌రావు అన్నారు. రెండేళ్ల నుంచి తూప్రాన్ అభివృద్ధిని అడ్డుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రోడ్లకు గుంతలు పడితే డాంబర్ వేసే దిక్కు కూడా ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ?కేసీఆర్ ఉన్నప్పుడు పంట పంటకు రైతుబంధు పడేది. కరోనా కష్టకాలంలో కూడా ఆపలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు ఎగ్గొట్టాడన్నారు. బతుకమ్మ చీరలు బంద్, కేసీఆర్ కిట్ బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, దళిత బంధు బంద్.. అన్నీ బంద్ పెట్టి ప్రజలను గోస పెడుతున్నాడని పేర్కొన్నారు. సద్ది తిన్న రేవు తలవాలి.. మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ను మర్చిపోవద్దని అన్నారు. బీజేపీ వాళ్లు ఓట్ల కోసం గిర్ర గిర్ర తిరుగుతున్నారని. వాళ్లు తూప్రాన్‌కు ఏమైనా చేశారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒక్క హాస్పిటల్ కట్టించారా? కల్యాణ లక్ష్మి ఇచ్చారా? రూ. 15 లక్షలు వేస్తామని 12 ఏళ్లుగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు ఇవ్వలేదన్నారు. పువ్వు గుర్తుకు ఓటేసినా, ఓటును మోరీలో పారేసినా ఒక్కటే. అది దండుగ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డికి కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే లాగుల తొండలు వేస్తా అంటాడని.. హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడని.. తులం బంగారం ఏది అంటే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని అన్నారు. ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా? ఇలాంటి బూతుల ముఖ్యమంత్రికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ?ఐదేళ్ల కోసం కౌన్సిలర్లను గెలిపించాలని సూచించారు. రెండేళ్ల తర్వాత వచ్చేది మళ్లే కేసీఆర్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. తూప్రాన్ అభివృద్ధి బాధ్యత నాది. ఏ పని ఉన్నా నేను చేసి పెడతా అని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి.. ప్రతిపక్షాలు గెలిస్తే తిరోగమనం..

- ఎమ్మెల్యే రమణారెడ్డికి అహం పెరిగింది
- గర్వంతో కేసీఆర్ పతనం
- కామారెడ్డి ఎన్నికల ప్రచారంలో మంత్రి అజారుద్దీన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 7**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి పనులు కొనసాగుతాయని ప్రతిపక్షాలు గెలిస్తే తిరోగమనం అవుతుందని రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ స్పష్టం చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి గర్వం



అహంకారము నెత్తికి ఎక్కిందని రెండున్నర ఏళ్ల గా ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదని ఉత్తర ప్రగల్బాలు పరంగా తప్ప ఆయన చేసింది ఏమీ లేదని రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ విమర్శించారు. శనివారంకామారెడ్డిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి లో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం ఎత్తారు. ఈ ప్రచారంలో మహిళా కమిషన్



చైర్ పర్సన్ శారద పాల్గొన్నారు పట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అజారుద్దీన్, షబ్బీర్ మాట్లాడుతూ అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యే రమణ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదన్నారు. అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదనీ అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యరని గుర్తు చేశారు. వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలనీ అభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగం అవుతుందని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందనీ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయనీ రైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారన్నారు. గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారని మైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉందని నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తం గ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోందనీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21వ వార్డులో మజ్లిస్ ఎన్నికల శంఖారావం

- హాలిమా బేగం గెలుపే లక్ష్యంగా ప్రచార సభ...
- ప్రలోభాలకు చెక్.. అభివృద్ధికే ఓటు...
- ముఖ్య అతిధిగా హాజరైన మహారాష్ట్ర మజ్లిస్ పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ మొయిన్...

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మజ్లిస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా మజ్లిస్ ఐతేహదూల్ ముస్లామిన్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి హాలిమా బేగంను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ మహారాష్ట్ర మజ్లిస్ పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ మొయిన్ వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఫయాజ్ నగర్ (21వ వార్డు)లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ మజ్లిస్ అధ్యక్షులు మహమ్మద్ అత్తర్ అహ్మద్, లంగర్ హౌస్



కార్పొరేటర్ హాజీ-ఉజ్ -జమ, జనరల్ సెక్రటరీ అమీర్ బిన్ అబ్దుల్లా, సాజిద్, జమీల్ ఖురేషి, మొహియుద్దీన్తో పాటు మజ్లిస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ప్రచారాన్ని మరింత ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సయ్యద్ మొయిన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీలు మైనార్టీ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. మైనార్టీ వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ మజ్లిస్ మాత్రమేనని స్పష్టం చేశారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకంతో ఓటు వేయాలని కోరారు. ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా మజ్లిస్ అభ్యర్థి హాలిమా బేగంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 21వ వార్డులో ప్రస్తుతం అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి మజ్లిస్ పార్టీ పూర్తి స్థాయిలో పోరాడుతుందని హామీ ఇచ్చారు.నిజాయితీతో కూడిన పాలన, పారదర్శక పరిపాలన ద్వారానే వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలమని నాయకులు తెలిపారు. రేషన్, పెన్షన్, విద్య, ఆరోగ్యం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చొరవ తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. 21వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే మజ్లిస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రచార సభలో వివిధ వార్డులకు చెందిన మజ్లిస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని హాలిమా బేగం మద్దతు ప్రకటించారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- ఇంద్రేశంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాట సుధా శ్రీనివాస్











**ఇంద్రేశం వెలుతురు ఫిబ్రవరి 07:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రేశంలో 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మన్నె లక్ష్మి, 13వ వార్డు అభ్యర్థి అశ్విని మురళి గార్లకు మద్దతుగా ప్రచారం చేపట్టిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# ట్రాఫిక్ మార్షల్స్ కు రూ1 లక్ష ప్రమాద బీమా

- సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు):**
ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రూ 1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు



కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, 'నో హాంకింగ్' వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.




# దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

- భవిష్యత్ దిక్సూచిగా ప్రతిపాదనలు
- బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి7 వెలుతురు:**

బడ్జెట్ ప్రజలకు మేలుచేసేదిగా, దేశ అభివృద్ధికి దోహదపేడిగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. తంవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బడ్జెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. హకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ తొలిసారిగా రూ.52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

- క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ
- క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి
- ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్



**అమరావతి,ఫిబ్రవరి7 వెలుతురు :**

భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటి గారికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి..మరికొందరికి గాయాలు

**సంగారెడ్డి,ఫిబ్రవరి7 వెలుతురు):**

ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# కబ్జాకోర్ల అంతు చూస్తా...

- కొత్తపల్లికి రూ.8.74 కోట్లు సిద్ధంగా ఉన్నాయ్
- ఈ ప్రాంతంలో 19 సీసీ రోడ్లతోపాటు డ్రైనేజీలను నిర్మిస్తా
- మేయర్ పీఠం అప్పగిస్తే అభివృద్ధిలో కొత్తపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- కొత్తపల్లి ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్...
- కన్నీటి పర్యంతమైన 25 నెలల బాలింత గుంటి రమ్య
- గుంటి రమ్య, బాలింత రమ్యను గెలిపించాలని అభ్యర్థించిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 07:**

కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి మేయర్ అప్పగించిన వెంటనే కొత్తపల్లితోపాటు కరీంనగర్ లో పేదల భూములు కబ్జా చేస్తున్న కబ్జాకోర్ల అంతు చూస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. కేంద్రం నుండి కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు నిధులు సిద్ధంగా ఉన్నాయని, అందులో నుండి రూ.8 కోట్ల 74 లక్షలతో కొత్తపల్లిలో 19 సీసీ రోడ్లతోపాటు డ్రైనేజీని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యిందన్నారు. కొత్తపల్లిలో ఇద్దరు బీజేపీ అభ్యర్థులు గుంటి రమ్య శేఖర్, వాసాల రమేశ్ లను గెలిపిస్తే... ఈ ప్రాంతాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసిన కంచె శేఖర్ ఎన్నోసార్లు ప్రజల కోసం జైలుకు వెళ్లారని , ఆయన భార్య 17వ వార్డు అభ్యర్థి గుంటి రమ్య 25 రోజుల బాలింత అని సంజయ్ చెప్పగానే ఒక్కసారిగా రమ్య కన్నీంటి పర్యంతమయ్యారు. ఆమెను చూసిన జనమంతా ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకున్నారు. గుంటి రమ్యతోపాటు వాసాల రమేశ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని నినాదాలు చేయడం గమనార్హం. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కొత్తపల్లిలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. వేలాది మంది



తరలివచ్చిన ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మంత్రి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... గతంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీగా ఉండేది. మున్సిపాలిటీగా మార్చారు. ఇప్పుడు కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనమైంది. ఏమైనా లాభమైందా? లాభం సంగతేమో కానీ ఉపాధి హామీ పనులు కరువయ్యాయి. ఈజీఎస్ నిధులు బంద్ అయినయ్. ఇప్పుడు ఇక్కడ రెండు డివిజన్లు ఏర్పాటయ్యాయి. కరీంనగర్ కు ఎంత ప్రాధాన్యత ఉంటుందో కొత్తపల్లి కి కూడా అభివృద్ధి పరంగా అంతే ప్రాధాన్యతని ఇస్తాం. ఇక్కడ కూడా ఇక్కడ ప్రజలు నిరుత్సాహానికి గురి అవ్వద్దు. ఇంకా సరికొత్త జోష్ తో బిజెపిని ఆశీర్వదించాలి. అమృత్ 2.0 కింద అప్పుడున్న కొత్తపల్లి మున్సిపాలిటీ 26 కోట్లు నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చాయి. మున్సిపాలిటీ కి వచ్చిన నిధులు ఈ ప్రాంతంలోని ఖర్చు పెడతాం. కొన్ని పనులకు ఎంపిక చేసి టెండర్లు పిలిచారు. కొన్ని పనులు జరుగుతున్నాయి. ఇక నేను కేంద్ర ప్రభుత్వం నుంచి కరీంనగర్ మున్సిపాలిటీకి సిసి రోడ్లు డ్రైనేజీ కోసం 50 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా తెప్పించాను. కొత్తపల్లి అంటే నాకు ఎక్కువ అభిమానం కాబట్టి ఇక్కడ ప్రాంతానికి దాదాపు 19 రోడ్లు సిసి డ్రైనేజీలకు కోసం. రూపాయలు 8.74 కోట్లు నిధులు కేటాయించాను. వాటి పనులు ఎన్నికలు పూర్తవుగానే బిజెపి మేయర్ రాగానే ప్రారంభిస్తారు.

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశాఖపట్నం,ఫిబ్రవరి 7 వెలుతురు:**

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని





అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ఫోరెన్సిక్ కార్యాలయ దగ్ధంతో రుజువలన్నీ దగ్ధం

- పలు కేసులపై తీవ్ర ప్రాభావం చూపే అవకాశం
- ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన

**హైదరాబాద్,ఫిబ్రవరి 7( వెలుతురు):**

హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని మిగిల్చింది. నేర పరిశోధనలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలను భద్రపరిచే చోట మంటలు చెలరేగడంతో, పలు కేసుల్లో సేకరించిన భౌతిక ఆధారాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంపై డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతూ విస్తుపోయే వివరాలను వెల్లడించారు. మంటలు వ్యాపించిన తీరు, జరిగిన ఆస్తి నష్టం, కేసులపై పడే ప్రభావం గురించి ఆయన వివరించారు. ఈ అగ్నిప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, సాక్ష్యాధారాలను భద్రపరిచిన గది మొత్తం పూర్తిగా కాలిపోయిందని శ్రీదాస్ తెలిపారు. విచారణలో ఉన్న పలు కేసులకు సంబంధించి సీజ్ చేసిన ప్రాపర్టీ మొత్తం ఈ ప్రమాదంలో ధ్వంసమైందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డిజిటల్ సాక్ష్యాల నిధిగా భావించే సుమారు 40 నుండి 50 కంప్యూటర్లు మంటల్లో కాలిబూడిదయ్యాయి. గదిలో అత్యంత భద్రంగా స్టోర్ చేసి ఉంచిన హార్డ్ డిస్క్‌లు కూడా మంటల ధాటికి పూర్తిగా కాలిపోయాయని, దీనివల్ల కీలకమైన డిజిటల్ డేటా శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఎలక్ట్రానిక్ వస్తువులే





కాకుండా, ఆ గదిలో ఉన్న వివిధ రకాల ఎ÷-లాస్టిక్ వస్తువులు కూడా మంటలకు తోడవడంతో నష్టం తీవ్రత ఊహించని స్థాయిలో జరిగింది. ఈ దుర్ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. తొలుత మంటలు వ్యాపించిన సమయంలో అక్కడే ఉన్న ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది తమ వద్ద ఉన్న పరికరాలతో వాటిని ఆర్పేందుకు శతవిధాలా ప్రయత్నించారు. అయితే, లోపల ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలు , ఎ÷-లాస్టిక్ సామగ్రి కారణంగా మంటలు ఒక్కసారిగా చెలరేగి, గది మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో మంటలను అదుపు చేయడం సిబ్బందికి సాధ్యం కాలేదని, చూస్తుండగానే సాక్ష్యాధారాలన్నీ అగ్నికి ఆహుతయ్యాయని ఆయన వివరించారు. దట్టమైన పొగ కారణంగా లోపలికి వెళ్లడం కూడా అగ్నిమాపక సిబ్బందికి సవాలుగా మారింది.

## కెకె కుమారుడికి బెదిరింపులు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంకట్

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు):**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కుమారుడు వెంకట్‌పై కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. బంజారాహిల్స్ ప్రాంతంలోని ఓ ఇంటి క్రమబద్ధీకరణ వ్యవహారంలో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ వేస్తామంటూ.. రూ.3 కోట్లు డిమాండ్ చేస్తూ కొందరు వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేసినట్లు వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని ఓ ఇంటి క్రమబద్ధీకరణ అంశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు కోర్టులో పిల్ వేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రూ.3 కోట్లు చెల్లిస్తే పిల్‌ను వెనక్కి తీసుకుంటామని ప్రతిపాదన చేసినట్లు వెంకట్ తెలిపారన్నారు. ఈ డిమాండ్‌కు అంగీకరించకపోవడంతో.. మరిన్ని కేసులు వేస్తామని బెదిరిస్తూ తనపై ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు. వెంకట్ ఫిర్యాదు మేరకు పోలీసులు సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గడీల రఘువీరారెడ్డి, అన్వేశ్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ



వ్యవహారంలో మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.కాంగ్రెస్ సీనియర్ నేత కె. కేశవరావు కుమారుడు వెంకటేశ్వర రావు పోలీసులను ఆశ్రయించారు. సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గడీల రఘువీర్‌రెడ్డితో పాటు అన్వేష్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ నివాస స్థలాల విషయంలో వీరిద్దరూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. డబ్బులిస్తే భూములపై కేసు ఉపసంహరించుకుమామని ఫోన్ చేశారని తెలిపారు. వెంకటేశ్వరరావు ఫిర్యాదుతో రఘువీర్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్కూల్ బస్సులో మంటలు.. పిల్లకు తప్పిన ప్రాణాపాయం

**జయశంకర్ భూపాలపల్లి ,ఫిబ్రవరి7 వెలుతురు):**

చిట్యాల మండలం చల్ల గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, ప్రమాద సమయంలో బస్సులో 15 మంది విద్యార్థులు ఉన్నారు. డ్రైవర్, గ్రామస్థులు వెంటనే అప్రమత్తమై పిల్లల్ని బస్సు నుంచి కిందకు దింపడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై రవాణా శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. స్కూల్ బస్ ఫిట్ నెస్ తోపాటు మంటలు రావడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో విద్యార్థులకు ఎటువంటి గాయాలు, ప్రాణ నష్టం జరగకపోవడంతో తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.

## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు):**

ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజినీర్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇరిగేషన్‌లో ఈఎన్సీ(జనరల్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటోరియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజినీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.

# గోదావరి జలాలలపై పేచీ లేదు

## - ఎన్నికల ప్రచారంలో సిఎం ఫడ్నవీస్



**మంచిర్యాల,ఫిబ్రవరి7 వెలుతురు):**
గోదావరి జలాల విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఎలాంటి గొడవలు లేవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ లో జరిగిన సభలో పాల్గొన్న ఫడ్నవీస్.. గోదావరి జలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. మేం నీళ్లు ఇవ్వడం వల్లే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది. మాకు నష్టం జరిగినా నీళ్లు ఇస్తున్నామన్నారు. అందరూ బాగుండాలనే సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రధానిమోదీ పాలనలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు మంజూరు చేస్తోందన్నారు ఫడ్నవీస్. స్మార్ట్, అమృత్ పథకాలతో పట్టణాలను అభివృద్ధి చేస్తోందన్నారు.పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రధాని అధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు మహారాష్ట్ర సీఎం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు అప్పుల పాలయ్యింది.. బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ లు తెలంగాణను అప్పుల పాలు చేశాయన్నారు. పైసా లేకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిపాలనతో అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ఎన్నో కలలతో ఏర్పాటైన తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## - ఇచ్చిన హామీలపై నిలదీయండి

**కొల్లాపూర్,ఫిబ్రవరి7 వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం పట్టణంలోని 6, 7 వార్డుల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతోందన్నారు. గతంలో రైతులు, యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే చెందుతుందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలోని బీఆర్‌ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని బీరం అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బ్జడెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఔటర్ బయట వరకు హైడ్రాను విస్తరించాలి

## - ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పలువురు వినతి



**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు):**
ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. హైడ్రా కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి గంట వ్యవధిలో 36 మంది ఫోన్ చేసి భూ ఆక్రమణలు, నీటి వనరులు కలుషితమవుతున్న తీరును వివరించారు. భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు. తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నడక దారి లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రగతినగర్ వద్ద ఓ పార్కులో ఆలయం నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు చేరకుండా చేపట్టిన డైవర్షన్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని, మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్.. వారం వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

# పుత్తూరులో తీవ్ర విషాదం

## - ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య

**తిరుపతి,ఫిబ్రవరి7 వెలుతురు):**
పుత్తూరులో తీవ్ర విషాదం నెలకొంది. ఓ తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి బలవన్మరణానికి పాల్పడటం అందరినీ కలచివేసింది. స్థానికంగా నివాసం ఉంటున్న శివ, పద్మ దంపతులకు తేజశ్రీ (7), లాస్య (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీసిటీ ప్రాంతంలో పద్మ భర్త శివ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. శనివారం పద్మ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబకలహాలు లేదా ఆర్థిక ఇబ్బందులే ఈ దారుణానికి కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి దక్కనుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ౧÷నాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ౧÷నాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

అమరావతి క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

## - దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
## - మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి 7( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది.

ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు.

పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ÷ూగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతం

## వికసిత్ భారత్ బడ్జెట్ 2026 ముఖాముఖిలో కేంద్ర మంత్రి




**విజయవాడ,ఫిబ్రవరి 7( వెలుతురు):**
భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్లో మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి వివరించారు.. వీటిలో దేశీయ ఉత్పత్తి ముఖ్యమైనదన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం కోసం దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించడం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో సమాజంలోని ప్రతి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే క్రమంలో కేంద్రం భారీ అడుగులు వేస్తోందని ఇరువురు నేతలు తెలిపారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్ హబ్‌ల నిర్మాణం కోసం రూ.40,000 కోట్లను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సౌత్ కొరియన్ కంపెనీలు ఇప్పటికే రూ.749 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామమని కేంద్రమంత్రి అన్నారు. 'వికసిత భారత్' కల సాకారం కావాలంటే 'వికసిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణం కూడా అంతే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# భద్రాద్రికి ఏం చేశారని ఓట్లు వేయాలి

## - కాంగ్రెస్‌ను ప్రశ్నించిన ఎంపి వద్దిరాజు



**భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి7 వెలుతురు):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూటిగా ప్రశ్నించారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 53,54,29,30 వార్డుల్లో ప్రచారం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో అధికారులకు వచ్చిందని, రెండేళ్లయినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేవలం కేసీఆర్ కుటుంబాన్ని తిట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బూతు పిత అన్నారు. నో రిప్పితే అబద్దాలు అడ్డగోలు ప్రేలాపణలు తప్ప అభివృద్ధి కోసం మాట్లాడే శక్తి లేదన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, రావులపల్లి రాంప్రసాద్, అభ్యర్థులు మహేష్, పద్మ.. సాగర్, రాజేష్, కాపు కృష్ణ, బొమ్మిడి రామకాంత్, మామిడి శ్రీను, కరాటే శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

## - గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,ఫిబ్రవరి7( వెలుతురు):**
రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్‌ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్‌ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

**- 9 కేసుల ఛేదన...12 మంది నిందితుల అరెస్టు**



**హైదరాబాద్, ఫిబ్రవరి7( వెలుతురు):**
సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం రూ.1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా రూ22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి రూ 20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖాస్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్‌ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సీమ గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

**- బాబు ముందుచూపుతోనే అనంతకు 40 టిఎంసిల నీరు**

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం, ఫిబ్రవరి7( వెలుతురు):**
రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ.804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. ఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమీలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ.900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ ఏర్పాటు చారిత్రక ఘట్టం

**- దూరదృష్టి ఉన్న నాయకుడు చంద్రబాబు**

**- అమరావతిలో ఏర్పాటుపై మంత్రుల హర్షం**

**అమరావతి, ఫిబ్రవరి7( వెలుతురు):**
భారత తొలి క్వాంటమ్ ఎకో సిస్టమ్‌కు అమరావతిలో శంకుస్థాపన ఓ చారిత్రక ఘట్టమని మంత్రులు అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రశంసించారు. దేశ భవిష్యత్తును ముందే ఊహించే దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది కీలక మైలురాయి అని.. అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా రూపాంతరం చెందుతుందని అన్నారు. నవ్యాంధ్ర యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగాలు, అవకాశాలు.. భవిష్యత్తు టెక్నాలజీలకు కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి వేస్తున్న పునాది, రేపటి భారత భవిష్యత్తుకు దిశానిర్దేశర చేసే అడుగని అన్నారు. గ్లోబల్ టెక్నాలజీలో సరికొత్త విప్లవం అమరావతి క్వాంటమ్ వ్యాలీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో నవ్యాంధ్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా ఇది మారనుందని మంత్రులు వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నెక్ట్స్ ఏంటీ...

**హైదరాబాద్, ఫిబ్రవరి7( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించడంతో ఈ కేసులో ప్రధాన అంకం ముగిసింది. తర్వాత సిట్ ఏమి చేయబోతోందన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. కానీ సిట్ కు అసలు సవాల్ ఇప్పుడే ప్రారంభమైందన్న భావన వినిపిస్తోంది. ఆదివారం కేసీఆర్ నివాసంలో సుమారు ఐదు గంటల పాటు సాగిన సిట్ విచారణ ఈ కేసులో కీలక మలుపు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తన ప్రభుత్వానికి తెలియకుండానే జరిగిందని, చట్టబద్ధమైన నిఘాకు, అక్రమ ట్యాపింగ్‌కు తేడా ఉందని కేసీఆర్ వాదించినట్లు తెలుస్తోంది. అయితే, సిట్ అధికారులు ఆయన ముందు ఉంచిన సాంకేతిక ఆధారాలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చినట్లుగా చెబుతున్నారు. ముఖ్యంగా ప్రభాకర్ రావు వంటి అధికారుల పునర్నియామకం , రాజకీయ నేతలతో పాటు న్యాయమూర్తులు, వ్యాపారులు.. హరీష్ రావు ఫోన్లు ట్యాప్ చేయడంపై అధికారులు సంధించిన ప్రశ్నలకు సంధించినట్లుగా చెబు?తున్నారు.ఈ కేసు కేవలం రాజకీయ నిఘాకే పరిమితం కాలేదనేది సిట్ అధికారుల ప్రధాన ఆరోపణ. ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆసరాగా చేసుకుని కొందరు పారిశ్రామికవేత్తలను భయపెట్టి భారీగా వసూళ్లకు పాల్పడ్డారని, ఇందులో ఒక పోలీస్ మాఫియా పనిచేసిందని దర్యాప్తులో వెల్లడైంది. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల విరాళాలకు, ఈ ట్యాపింగ్ బెదిరింపులకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో సిట్ ఆరా తీస్తోంది. రాజకీయ అధికారాన్ని ఉపయోగించి వ్యక్తిగత గోప్యతను హరించడమే కాకుండా, దాన్ని ధనార్జనకు వాడుకోవడం ఈ కేసులో అత్యంత తీవ్రమైన అంశం. దర్యాప్తు అధికారుల ముందున్న అతిపెద్ద సవాల్.. ధ్వంసమైన ఆధారాలను పునరుద్ధరించడం. నిందితులు హార్డ్ డిస్క్‌లను మూసీ నదిలో పడేయడం, కీలక డేటాను డిలీట్ చేయడం ద్వారా కుట్రను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని ఇప్పటికే గుర్తించారు.



తాజాగా అందిన ఫోరెన్సిక్ నివేదికలు. క్లౌడ్ డేటా రికవరీ ద్వారా సిట్ కొన్ని కీలక ఫైళ్లను వెలికి తీసినట్లుగా చెబుతున్నారు. ఈ సాంకేతిక ఆధారాలను కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతల వాంగ్మూలాలతో సరిపోల్చి పక్కాగా చార్జిషీట్ రూపొందించాలని సిట్ భావిస్తోంది.న్యాయస్థానంలో కేవలం నిందితులు లేదా సాక్షుల వాంగ్మూలాలు నిలబడవు. టెలిగ్రాఫ్ చట్టం, టీ చట్టాల ప్రకారం నిబంధనలు ఎలా ఉల్లంఘించారో శాస్త్రీయంగా నిరూపించాల్సి ఉంటుంది. ఎవరి అనుమతితో ట్యాపింగ్ జరిగింది.. అనుమతి లేని నంబర్లను ఎందుకు మానిటర్ చేశారు అనే ప్రశ్నలకు సిట్ ఇచ్చే సమాధానాలే ఈ కేసు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. ఇప్పటికే ఆరుగురు అధికారులపై మొదటి చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు, ఇప్పుడు కుట్ర' కోణంలో సప్లిమెంటరీ చార్జిషీట్ వేయనున్నారు. ఇందులో కేసీఆర్ పేరును నిందితుడు గా చేరుస్తారా లేక సాక్షి గా ఉంచుతారా అన్నది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ నేరపూరిత కుట్రలో ఆయన ప్రమేయం ఉందని ఆధారాలు దొరికితే, అరెస్టుల పర్వం మళ్లీ మొదలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# డిప్రెషన్ కారణంగా విజయశాంతి ఆత్మహత్య

**- విచారణలో తేల్చిన పోలీసులు**

**- యూట్యూబర్ల అసత్య కథనాలపై మండిపడ్డ సోదరుడు**



**హైదరాబాద్, ఫిబ్రవరి7( వెలుతురు):**
విజయశాంతి రెడ్డి, తన ఇద్దరు పిల్లల ఆత్మహత్య కేసులో అసలు నిజాన్ని బయటపెట్టారు పోలీసులు. డిప్రెషన్ కారణంగానే విజయ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. తల్లి మాటను తూచా తప్పకుండా పాటించే పిల్లలు.. ఆమెతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉండడం వల్ల ఆమె తీవ్ర ఒత్తిడికి లోనయ్యిందని తేల్చారు. ఆమె ఫోన్ కాల్స్ ఆధారంగా విచారణ చేసి, ఈ నిర్ణయానికి వచ్చారు. తెలంగాణలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయశాంతి రెడ్డి ఆత్మహత్య కేసు స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ కేసుపై మృతురాలి సోదరుడు చిరంజీవి రెడ్డి స్పందించారు. యూట్యూబ్ ఛానల్స్ తమ ఇష్టానుసారంగా థంబ్‌నెయిల్స్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరి మరణానికి తాము కారణం కాదని, కుటుంబ సభ్యులంతా ప్రేమతో ఉండేవారమని ఆయన వివరించారు.మా చెల్లి మరణానికి మేము ఎలా కారణం అవుతాం? మేము.. మా చెల్లి విజయను, వారి పిల్లలను ఎంతో ప్రేమగా చూసుకునే వాళ్లం. అల్లుడు, కోడలు నా చేతుల మీదుగా పెరిగారు. మాకు ఎలాంటి రహస్యాలూ లేవు. నా తల్లికి, నాకు ఏదో రహస్యం తెలుసని ప్రచారం చేయడం సరికాదు' అని ఆయన అన్నారు. తమ కుటుంబంపై తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న కొన్ని ఛానల్స్‌పై పరువు నష్టం దావా వేస్తామని చిరంజీవి రెడ్డి హెచ్చరించారు. మమ్మల్ని మానసికంగా బాధపెట్టే విధంగా వార్తలు ప్రసారం చేస్తున్నాయని, ఇలాంటి ఛానల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మాజానికి మేలుచేసే వార్తలు ఎన్నో ఉన్నాయని, అలాంటి వాటిని ప్రచురించాలని విజయశాంతి రెడ్డి సోదరుడు సూచించారు. బాధలో ఉన్న తామూ భాదితులమేనన్నారు. ఒక ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇవ్వకపోవడంతో కక్షపూరితంగా తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో వార్తలు ప్రచురిస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీస్ విచారణకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని, పోలీసులు ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేస్తున్నారని చిరంజీవి రెడ్డి తెలిపారు.కాగా.

# మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

**- మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు ఆగ్నికి - ఆహుతి**

**- సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి వెల్లడి**




**హైదరాబాద్, ఫిబ్రవరి7( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.




# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

**- ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్**


**- ప్రమాదంపై అనుమానాలున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి7( వెలుతురు):**
హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్‌కు
# కేంద్ర సహకారం

**టెక్నాలజీ అభివృద్ధిలో కీలకం కానుందన్న కేంద్రమంత్రి**

**అమరావతి, ఫిబ్రవరి7( వెలుతురు):**
నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు.ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం అని కేంద్రమంత్రి వివరించారు. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్ లోనూ కీలక మార్పులు తేనుందని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.



# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'


## ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి


శివాజీ – లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.




# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.




# హైదరాబాద్‌లో దోమల బాధ

## సెటైరికల్‌గా కార్తికేయ వీడియో విడుదల

హైదరాబాద్ నగరంలో దోమల ఉధృతి ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తీకేయ. ప్రస్తుతం కార్తీకేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్ధరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తీకేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్న దృశ్యాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు. కార్తీకేయ పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది.

# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

## డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

## వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ


పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ –సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

## అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.




# వాళ్ల సపోర్ట్ ఉంటే ఏ గోల్ అయినా సాధించవచ్చు.. ఐశ్వర్య అర్జున్ సీతా పయనం ట్రైలర్

యాక్షన్ కింగ్ అర్జున్ డైరెక్ట్ చేస్తున్న చిత్రం సీతా పయనం . అర్జున్ కూతురు ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ యాక్టర్ నిరంజన్ సుధీంద్ర హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. అతడు లిఫ్ట్ అడిగితే ఒకే అన్నాను.. ఇప్పుడు అతడు నా పక్కనే కూర్చున్నాడు అనే ఐశ్వర్యా అర్జున్ చెప్పే డైలాగ్‌తో షురూ అయింది ట్రైలర్. కారులో హీరోహీరోయిన్లు ఇద్దరూ ట్రావెల్ అవుతుంటే మధ్యలో అర్జున్ గ్రాండ్ ఎంట్రీ, ఆ తర్వాత ధ్రువ్ సార్జా యాక్షన్ పార్ట్‌ను చూడొచ్చు. ఫ్యామిలీ అంటే బరువు కాదు.. ఆ రిలేషన్‌షిప్‌లో వాళ్ల సపోర్ట్ ఉంటే ఏ గోల్ అయినా సాధించవచ్చు.. అంటూ హీరో చెబుతున్న సంభాషణలు సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అవ్వడం పక్కా అని చెప్పేస్తున్నాయి. ఓ వైపు మాస్.. మరోవైపు క్లాస్ టచ్ ఇస్తూ సాగే ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. అర్జున్ హోం ప్రొడక్షన్ బ్యానర్ శ్రీరామ్ ఫిల్మ్ ఇంటర్నేషనల్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీలో అర్జున్, కన్నడ యాక్టర్ ధ్రువ్ సార్జా కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిరంజన్, ప్రకాశ్ రాజ్, కోవై సరళ, సత్యరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

**- మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది**

**- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7( వెలుతురు):**

భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా– భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

# ముంబై మేయర్ పదవి బిజెపికే

**- బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే**

**- డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి**

**- నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక**



**ముంబై, ఫిబ్రవరి7( వెలుతురు):**

ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

# పేదలకు వరంగా సిఎం సహాయనిధి

**- లబ్దిదారులకు చెక్కులు అందచేసి మంత్రి**

**నంద్యాల, ఫిబ్రవరి7( వెలుతురు):**

పేదల పాలిట కల్పతరువు సీఎం సహాయక నిధి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు ,మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులనుమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి కింద 65 మంది లబ్దిదారులకు రూ. 9.20 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ఇద్దరు లబ్దిదారులకు రూ.6.75 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయక నిధి పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు. అనారోగ్యంతో బాధపడే ఎంతోమందిని సీఎం సహాయక నిధి కింద ఆదుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి బీసీ తెలిపారు. సీఎం సహాయక నిధి కింద త్వరితగతిన లబ్దిదారులకు సాయం అందేలా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

**- పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి**

**- ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**తిరుపతి, ఫిబ్రవరి7( వెలుతురు):**

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా

**- ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు**

**- అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి7( వెలుతురు):**

పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

**లోపాలను సవరించడానికే మార్పులు**

**పట్టాదారు పుస్తకాలు పంపిణ చేసిన మంత్రి సత్యకుమార్**



**అనంతపురం, ఫిబ్రవరి7( వెలుతురు):**

ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణి చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు. బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ధి పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు మరచిపోలేదన్నారు. కొంత మంది కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

**- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం**

**- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం**

**- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం**

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



**రాజమండ్రి, ఫిబ్రవరి7( వెలుతురు):**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా టూరిజం అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అయితే, గత వైసీపీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా నాశనమైందని మంత్రి విమర్శించారు. టూరిజంతో పాటు కళాకారులను కూడా మోసం చేశారని ఆరోపించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇకపై ఉగాది అవార్డులు అందజేస్తామని ప్రకటించారు. ఏాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు మంత్రి కందుల దుర్గేష్? ఇందులో అధిక శాతం ఉద్యోగాలు పర్యాటక శాఖ ద్వారా కల్పించాలన్నదే పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని మంత్రి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో అమరావతిలో 'క్వాంటమ్ వాలీ' నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.428 కోట్ల పెట్టుబడులు సమకూర్చినట్లు చెప్పారు. మరోవైపు.. 2027 జూన్ 26 నుంచి 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి ప్రకటించారు. గోదావరి నది పొడవున ఎక్కడ స్నానం చేసినా పుష్కర పుణ్యం లభిస్తుందనే విధంగా ప్రచారం చేస్తామని తెలిపారు. టూరిజం, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునీకీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.


సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక రంగాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను హీనంగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అగ్ని ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు

**- డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు**

**విజయవాడ, ఫిబ్రవరి7( వెలుతురు):**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఈ బస్సులో ఒక్కసారిగా వెనుక భాగంలో మంటలు వ్యాపించాయి. బస్సు వెనుక నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే అప్రమత్తమయ్యాడు. పరిస్థితి ప్రమాదకరంగా మారుతున్నట్లు అర్థం చేసుకున్న డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందులో ఉన్న ప్రయాణికులను తక్షణమే కిందకు దించాడు. అప్పటికే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. డ్రైవర్ తీసుకున్న వేగవంతమైన నిర్ణయం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన



కాసేపటిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. క్షణాల తేడాతో ప్రయాణికులంతా ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు దగ్ధమవడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న ౖ÷ర్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు. బస్సు వెనుక భాగంలో ఉన్న ఇంజిన్ లేదా వైర్లలో తలెత్తిన సాంకేతిక లోపమే అగ్నిప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com